క్లుప్తంగా

వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లిరూరల్/జూలపల్లి: జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించే ఉచిత కంటి వైద్యశిబిరాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు సూచించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించే శిబిరంలో కంటి శుక్లాలు ఉండి చూపు మందగించిన వారికి రూ.10వేల విలువ గల కాటరాక్ట్ ఆపరేషన్ ఉచితంగా చేస్తారని చెప్పారు. ఆధార్, రేషన్ కార్డుతో పాటు తోడుగా ఒకరిని తీసుకురావాలని సూచించారు.

నేడు వడ్డె ఓబన్న జయంతి

పెద్దపల్లిరూరల్: కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం వడ్డె ఓబన్న జయంతి నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీసీ సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు



మున్షీకి శుభాకాంక్షలు తెలుపుతున్న తిరుపతి

రామగిరి: రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన దీపాదాస్ మున్షీని హైదరాబాద్‌లో మంథని బ్లాక్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర లీగల్ సెల్ కోకన్వీనర్ చందుపట్ల రమణాకుమార్‌రెడ్డి, కమాన్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, నాయకులు ఎండీ అన్వర్, గిరవేన ప్రవీణ్ తదితరులున్నారు.

సిబ్బందిని నియమించాలి



మంత్రికి విన్నవిస్తున్న వివేక్, నాయకులు

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వాసుపత్రులకు వచ్చే వారికి మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా సిబ్బందిని నియమించాలని రాష్ట్ర వైద్యారోగ్య మంత్రి దామోదర రాజనర్సింహను బుధవారం హైదరాబాద్‌లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండి సతీష్, రామ్మూర్తి, అతీఖ్, సంతోష్, రాజు, రాజేశ్, రాజేందర్ కోరారు.

ముమ్మరంగా అభివృద్ధి పనులు



పనులు పరిశీలిస్తున్న సతీష్‌కుమార్

రామగుండం: 20వ డివిజన్ పరిధిలోని మల్యాలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రూ.20లక్షల నిధులతో డ్రెయినేజీ నిర్మాణ పనులు జరుగుతుండగా.. పనులను బుధవారం కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ పరిశీలించారు. పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.

రాజేందర్ కుటుంబ సభ్యులకు అభినందన



కమాన్‌పూర్: రొంపికుంట గ్రామానికి చెందిన పులిపాక రాజేందర్ ఇటీవల మృతిచెందగా.. అతడి కుటుంబ సభ్యులు రాజేందర్ నేత్రాలను దానం చేశారు. కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సంతాప సభ ఏర్పాటు చేశారు. రాజేందర్ కుటుంబ సభ్యులకు మెమోంటో అందజేసి అభినందించారు. సానా రామకృష్ణారెడ్డి, లింగమూర్తి, నల్లవెళ్లి శంకర్, కూచన మల్లయ్య, కేలం శ్యాం, పులిపాక బానయ్య, రవివర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ట్రినిటి పాఠశాలకు చెందిన విద్యార్థులు అక్షిత, శ్రీహిత, కీర్తన, గాయత్రిని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బుధవారం అభినందించారు. గురువారం నుంచి గజ్వేల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ షఫీ, కిషోర్, వెంకటేశ్, భూపతి తెలిపారు.



కార్యాలయ బోర్డు.. నాలుగు గోడల మధ్యలో..

జ్యోతినగర్: తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయ బోర్డు నాలుగు గోడలకే పరిమితమైంది. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లోని నాణ్యత నియంత్రణ, తనిఖీ విభాగం నం–9 కార్యాలయం ఉంది. కాని కొత్తవారు వస్తే కార్యాలయం ఎక్కడ ఉందో వెతుక్కోవాల్సిన పరిస్థితులున్నాయి. రెండు రోజులుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నా.. కార్యాలయ బోర్డు కార్యాలయం లోపలే పరిమితమైంది. సంబంధిత విభాగం అధికారులు కార్యాలయ ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఉపయోగించే బోర్డు ఇలా ఉండటం ఏమిటని చర్చించుకుంటున్నారు.



జెండా కూడలిలో..



బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద..

ఈ పోలీస్ క్యాబిన్‌లెందుకో..

పెద్దపల్లిరూరల్: పట్టణంలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు జెండాకూడలి, బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ క్యాబిన్‌లు నిరుపయోగంగా మారాయి. జెండాకూడలి ప్రాంతంలో నిర్వహించే సమావేశాలకు, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మలుపు తిరిగే ప్రాంతంలో ఇబ్బందిని కలిగించేలా నిరుపయోగంగా ఉన్న ఈ క్యాబిన్‌లను తొలగించడమే మేలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. వీటిని తొలగిస్తే వాహనదారులకు, సమావేశాలు నిర్వహించుకునే వారికి సౌకర్యంగా ఉంటుంది. పోలీసు అధికారులు ఈ క్యాబిన్‌లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

పని చేయని రిజర్వాయర్ క్రష్‌గేట్ గేర్‌బాక్స్



కమాన్‌పూర్: గుండారం రిజర్వాయర్ నుంచి ఆర్‌ఎస్‌బీ కెనాల్‌కు సాగునీరు అందించే క్రష్‌గేట్ గేర్‌బాక్స్ చెడిపోవడంతో సాగునీటి సరఫరాలో ఇబ్బంది పడుతున్నారు. రిజర్వాయర్ నుంచి ఆర్‌ఎస్‌బీ కెనాల్‌కు సాగునీరు సరఫరా చేయడానికి రెండు క్రష్‌గేట్లు ఉండగా.. అందులో ఒక గేట్‌కు సంబంధించిన గేర్‌బాక్స్ పని చేయడం లేదు. ఒక గేట్‌తో నీరు పూర్తి స్థాయిలో సరఫరా కాకపోవడంతో.. కెనాల్ ఆయకట్టు కింద సాగు చేసే పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. పంటలు ఎండిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.



సమన్వయంతో పని చేయాలి

రామగిరి: అధికారులు, ప్రజాప్రతినిదులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంబంధిత మండల, జిల్లాస్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు. జనరల్ బాడీ సమావేశానికి హాజరై 3మాసాలుగా మీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులపై సభ్యులు, మండల ప్రజలకు తెలియజేసే బాధ్యత మీపై లేదా అని ప్రశ్నించారు. వరుసగా మూడు సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారులు సమావేశానికి గైర్హాజరవడంపై సభ్యులు నిరసన తెలిపారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు మాట్లాడుతూ.. సభ్యులందరూ పార్టీలకతీతంగా

మాట్లాడుతున్న ఎంపీపీ దేవక్క

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, కేవలం 100 రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తారని అన్నారు. సభ్యులందరూ గ్రామాలాభివృద్ధిపై చర్చించాలని కోరారు. ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎంపీవో కాటం భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సభ ఎందుకు..

సమస్యలకు పరిష్కారం చూపనప్పుడు సభ ఎందుకు నిర్వహిస్తారని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశానికి వచ్చిన ప్రతిసారి మిషన్ భగీరథ సమస్యలను వివరించినా పరిష్కరించడం లేదు. విద్యుత్, వ్యవసాయ శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మా పదవీకాలం పూర్తయినా కూడా మేము గ్రామంలో పని చేసిన బిల్లుల చెల్లింపులు జరడగం లేదని, గతంలో గ్రామాలాబివృద్ధికి అప్పులు తీసుకొచ్చి పనులు నిర్వహించామని, ఇప్పటివరకు బిల్లుల చెల్లింపులు జరగలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ అధికారులు గైర్హాజరవుతున్నారని, అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని వాపోయారు. నోటీసులు అందించాలని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే ఎంపీడీవో రమేశ్‌పై ఫిర్యాదు చేస్తానని ఎంపీపీ పేర్కొనడం కొసమెరుపు.



కన్నాలలో అవగాహన కల్పిస్తున్న సభ్యులు

ఆరు గ్యారంటీలపై అవగాహన

పాలకుర్తి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై బుధవారం కన్నాల గ్రామంలో కళాకారుల బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాలపై పాటలు పాడుతూ స్థానికులకు అవగాహన కల్పించారు. కళాకారులు గుండ్ల స్నేహలత, దయానర్సింగ్, వెంకటస్వామి, సానగొండ రవీందర్, నారగోని సరిత, స్పందన, శ్వేత, స్వప్న, స్పందన తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించిన అదనపు కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ కార్యాలయంలో అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియను అదనపు కలెక్టర్ అరుణశ్రీ బుధవారం పరిశీలించారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని సూచించారు. అర్హులైన వారికి లబ్ధి చేకూరేందుకు ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహనాచారి, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్: ఆరు గ్యారంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కొండ్ర వెంకన్నగౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, ఇల్లందుల మల్లేశం, దీకొండ శ్రవణ్, సలెంద్ర రాజన్న, రమ, రేణుక, శ్రీవల్లి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మకరజ్యోతి దర్శనానికి తరలిన స్వాములు



రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలో ఉన్న శ్రీఅయ్యప్ప ఆలయంలో మాలధారణ చేసుకున్న స్వాములు బుధవారం ఇరుముడిని తలపై పెట్టుకొని మకరజ్యోతి దర్శనానికి తరలివెళ్లారు. దేవాలయం నుంచి రామగుండం రైల్వేస్టేషన్‌కు శోభాయాత్రగా వెళ్లగా.. అధిక సంఖ్యలో భక్తులు గీతాలు ఆలపిస్తూ వీడ్కోలు పలికారు.

కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి విరాళం



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మ చెరువు ప్రాంతంలో చేపట్టిన కట్ట మైసమ్మ ఆలయ నిర్మాణానికి నీటి సంఘం మాజీ అధ్యక్షుడు గండు రంగయ్య రూ.50వేల విరాళాన్ని, బొడ్డుపల్లి వెంకటేశం రూ.10వేలను బుధవారం అందజేశారు. నాయకులు పరమేశ్వర్, చంద్రమౌళి, కౌన్సిలర్ పోతని పురుషోత్తం, జగదీశ్, మల్లయ్య, లక్ష్మణ్, అశోక్, రాజయ్య, రమేశ్, అంజయ్య, రాజు తదితరులున్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా రాజేశం

ధర్మారం: కొత్తూరు గ్రామ సమ్మక్క సారలమ్మ జాతర నూతన కమిటీ చైర్మన్‌గా బానోత్ రాజేశంనాయక్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమిటీ సమావేశం గ్రామ సర్పంచ్ మల్లేశం అధ్యక్షతన జరిగింది. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చొప్పదండి మల్లేశం, నేరువట్ల రమేశ్, మల్లేవేని లింగయ్య, రేషవేని రాజేశం, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కుంటూరి ప్రతాప్, సహాయ ప్రధాన కార్యదర్శిగా సామల పెద్ద మల్లయ్య, కోశాధికారిగా పుల్లకోల్ల లింగమూర్తి, సామల రాజయ్య, మీడియా ప్రచార కార్యదర్శిగా తాళ్ళ మధూకర్, గౌరవ సలహాదారులుగా మాజీ సర్పంచ్ మద్దెల నర్సయ్య, సోగాల కొమురేశంలతో పాటు 12 మంది సభ్యులు ఎన్నికయ్యారు.

ముగ్గుల పోటీకి ఆహ్వానం

సుల్తానాబాద్: పట్టణంలోని అన్ని కాలనీల వాసులకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు యువ సంకల్ప ఫౌండేషన్ చైర్మన్ తుమ్మ రాజ్‌కుమార్ తెలిపారు. ఈనెల 22న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేసి ముగ్గులను సెల్ నెంబర్ 7093777733కు పంపించాలని కోరారు. ఈనెల 15న వారివారి ఇంటి ముందు వేసిన ఫొటోలను వాట్సాప్ ద్వారా పంపిస్తే.. వారికి మొదటి బహుమతి రూ.3,000, రెండో బహుమతి రూ.2,000, 10 మందికి కన్సోలేషన్ బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

శిశుమందిర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



గోదావరిఖనిటౌన్: స్థానిక జవహర్‌నగర్‌లోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకల సందర్భంగా విద్యార్థుల కుటుంబాలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలిచినవారికి బహుమతులు అందజేశారు. పాఠశాల అధ్యక్షురాలు సోమారపు లావణ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ వనజా రాపోల్, న్యాయవాది ఏలేశ్వరం చంద్రమౌళి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పాఠశాల కార్యదర్శి గంధం రవీందర్, కోశాధికారి నలుమాసు సత్తయ్య, ప్రధానాచార్యులు సుమాంజలి, ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

రాముడి అక్షింతలు పంపిణీ

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ శాంతినగర్‌లో అయోధ్య బాల రాముడి అక్షింతలను బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య బుధవారం ఇంటింటా పంపిణీ చేశారు. మహిళలు పాల్గొన్నారు.

లక్ష్మీనగర్‌లో..

రామగిరి: రత్నాపూర్ గ్రామ పంచాయతీ లక్ష్మీనగర్‌లో రాముడి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ, ధీరజ్, సమ్మెట శ్రీకాంత్, కోండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపల్లెలో..

కాల్వశ్రీరాంపూర్: జగ్గయ్యపల్లె గ్రామంలో అక్షింతల శోభాయాత్రతో ఇంటింటికి పంపిణీ చేశారు. ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ లంక రాజేశ్వరి, ఎంపీటీసీ గడ్డం రాంచంద్రం, అశోక్, జ్ఞానేశ్వర్, రాంరెడ్డి, సమ్మిరెడ్డి, సీను పాల్గొన్నారు.



శాంతినగర్‌లో అక్షింతలు పంచుతున్న లావణ్య

నిట్టూరులో..

పెద్దపల్లిరూరల్: నిట్టూరు గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇంటింటా అక్షింతలను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

పూసాల రోడ్డులో..

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాల రోడ్డులో ఇంటింటా అక్షింతలు పంపిణీ చేశారు. ఈనెల 22న పూజలు చేయాలని బీజేపీ నాయకులు కోరారు. సదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో..

జూలపల్లి: పెద్దాపూర్‌లో శోభాయాత్ర నిర్వహించారు. తలపై తలంబ్రాలను పెట్టుకొని పంపిణీ చేశారు. నాయకులు గొట్టిముక్కుల నరేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కంకనాల జ్యోతిబసు, తీగెల అశోక్‌గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ రామగుండంలో ఆపరేషన్ స్మైల్

జ్యోతినగర్: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్టీపీసీ రామగుండం ప్రాంతంలో ఆపరేషన్ స్మైల్ టీం బృందం సభ్యులు తనిఖీలు చేపట్టారు. బుధవారం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్, మేడిపల్లి సెంటర్‌తో పాటు రాజీవ్ రహదారి పక్కన ఉన్న పలు రెస్టారెంట్లు, హోటళ్లలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని, ఒకవేళ ఎవరైనా పనిలో పెట్టుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని యజమానులకు అవగాహన కల్పించారు. అనాథ, తప్పిపోయిన, భిక్షాటన చేసుకునే పిల్లలకు రక్షణ కల్పిస్తామన్నారు. ఎస్సై అహ్మదుల్లా, ఏఎస్సై వినోద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీకాంత్, ఐసీపీఎస్, ఐసీపీవో రజిత, చైల్డ్ లైన్ 1098 సతీష్, కానిస్టేబుల్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధం

కాల్వశ్రీరాంపూర్: తారుపల్లి గ్రామంలో దోబిల మొగిలికి చెందిన పూరిగుడిసె బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మంటలంటుకొని కాలి బూడిదైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం తెచ్చిన కలప, రెండు బైకులు, విలువైన సామగ్రి, దుస్తులు దగ్ధమై రూ.5లక్షల వరకు నష్టపోయినట్లు బాధితులు తెలిపారు. సమీపంలో తాడుతో కట్టిన గేదెలు గాయాలతో బయటపడ్డాయి. ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకుపోయి ఆదుకునేందుకు కృషి చేస్తానని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ వారిని ఓదార్చారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సాయినాథ్

రామగిరి: రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా మైనింగ్ ఏడీ, మండల ప్రత్యేకాధికారి రావూరి సాయినాథ్ తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం ఎల్‌ఎల్‌బీ కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేపట్టారు. భోజనం నాణ్యతను పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. రుచికరమైన భోజనం పెడుతున్నారా.. మెనూ పాటిస్తున్నారా అని పిల్లలనడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ, సెక్రటరీ రమ్య, హెచ్‌ఎం వేగోలపు సదానందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థుల వైజ్ఞానిక యాత్ర



రామగుండం: పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ పదోతరగతికి చెందిన 50 మంది విద్యార్థులు రెండు రోజుల పాటు వైజ్ఞానిక(విహార) యాత్రకు ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. పాపికొండలు, భద్రాచలం తదితర పర్యాటక కేంద్రాలను సందర్శించారు. పాపికొండల విశిష్టత, ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకత తదితర అంశాలను ప్రత్యేక బోట్‌లో విద్యార్థులతో విహరిస్తూ ప్రత్యేకతలను వివరించారు. ఈ టూర్‌లో విద్యార్థులు చాలా ఎంజాయ్ చేసినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. హెచ్‌ఎం అజ్మీర శారద, ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, అనిత తదితరులున్నారు.

పరామర్శ



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు పైడిపల్లి ఓదెలుగౌడ్ ఈత చెట్టు గీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో భుజం ఎముక విరిగింది. బుధవారం రామగుండం నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు బాధితుడిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ సహకారంతో ప్రభుత్వపరంగా పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. మేర్గు హన్మంత్‌గౌడ్, సింగం సత్తయ్యగౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, పైడిపల్లి రామ్మూర్తిగౌడ్, కోల లక్ష్మణ్‌గౌడ్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్ తదితరులున్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి: నిరుద్యోగ యువతీయువకులకు కరీంనగర్ ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్ అన్నారు. బుధవారం కల్వచర్ల, రత్నాపూర్, నాగెపల్లి, బేగంపేట గ్రామాల్లో ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు పర్యటించి తమ పథకాలను వివరించారు. ఉచిత టైలరింగ్, హౌస్ వైరింగ్, ఏసీ టెక్నీషియన్ తదితర కోర్సులపై శిక్షణ ఉంటుందన్నారు.

సీఅండ్‌ఎండీని కలిసిన నాయకులు

గోదావరిఖని: సంస్థ సీఅండ్‌ఎండీ బలరాంనాయక్‌ను బుధవారం టీఎన్‌టీయూసీ నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. సింగరేణిలో నూతన బొగ్గు బావులను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, 12 డిమాండ్లపై చేసుకున్న ఒప్పందం వెంటనే అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు సీఎంపీఎఫ్ చిట్టీలను అందజేయాలని కోరారు. నిమ్మకాయల ఏడుకొండలు, సల్ల రవీందర్, ముదిగంటి దామోదర్‌రెడ్డి, చిటికెల రాజలింగు తదితరులున్నారు.

పనులు పూర్తి చేయాలి

గోదావరిఖని: సంస్థ ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. బుధవారం సంస్థ సీఅండ్‌ఎండీ బలరాంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రూ.2కోట్లతో మంజూరైన డిజిటల్ లైబ్రరీ పనులు ప్రారంభించాలన్నారు.

వినతి

గోదావరిఖని: కార్మిక కుటుంబాలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని సంస్థ సీఅండ్‌ఎండీ బలరాంను ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. రామగుండం, బెల్లంపల్లి రీజియన్‌లోని ఆరు ఏరియాలకు కీలకంగా ఉన్న గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే అందరికీ అనువుగా ఉంటుందన్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి

గోదావరిఖని: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన మల్లయ్య(60) అనే వృద్ధుడు బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ప్రమోద్‌రావు తెలిపారు. ఈనెల 9న స్థానిక రాజేశ్ థియేటర్ సమీపంలో రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సీఐ పేర్కొన్నారు. కాగజ్‌నగర్‌కు చెందిన మల్లయ్య బస్టాంగ్‌కాలనీలో ఉంటున్న తన కూతురు వద్దకు వచ్చిన క్రమంలో ఈ ప్రమాదం జరిగింది.

సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

ధర్మారం: ఖిలావనపర్తి గ్రామానికి చెందిన గండికోట అశోక్ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా.. ధర్మారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకొని బుధవారం బాధితుడికి అప్పగించారు. అశోక్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పోర్టల్ ద్వారా ఫోన్‌ను పట్టుకొని ఏఎస్ఐ సాబీర్ అప్పగించారు. పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామగిరి: 2024 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆర్జీ–3 జీఎం ఎస్.సుధాకర్‌రావు, ఏపీఏ జీఎం కె.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఆర్జీ–3 ఏరియాలోని అన్ని గనులు, ఓసీపీ–1, ఓసీపీ–2, వివిధ డిపార్టుమెంట్లలో పని చేసే అధికారులు, ఉద్యోగులకు అందజేస్తామన్నారు. ఎస్వోటూ జీఎం జి.రఘుపతి, ఏరియా ఇంజనీర్ ఏలీషా, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, జైనుల్లాబద్దీన్, ముప్పిడి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.